# మున్నూరు కాపుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సారపాక, అక్టోబర్ 8 : ప్రభుత్వం మున్నూరు కాపుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం ఆయన సారపాకలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఫండ్స్ రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అన్నికులాలతో పాటు వారికి కూడా ఆత్మగౌరవ భవనం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగు తున్నదని, నిధులు సరిపోకపోతే మరో రూ.50 లక్షలు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలుత రేగాకు కాపు సంఘం బాధ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, నూకల రంగారావు, చంద్రగిరి సత్యనారాయణ, వలసాల వెంకటరామారావు, వారాల వేణు, ధనపనేని వెంకటేశ్వరరావు, సూరి బాబు, నాగభూషణం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సారపాక : రేగాకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

### బీఆర్‌ఎస్‌లోకి పలువురి చేరిక

సారపాక/బూర్గంపహాడ్, అక్టోబర్ 8 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ బీఆర్‌ఎస్ మాత్రమేనని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బూర్గంపహాడ్ మండల పర్యటనకు వచ్చిన ఆయన మోరంపల్లిబంజర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో 12 మంది వివిధ పార్టీల నుంచి గులాబీ గూటికి చేరడంతో రేగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మేడం లక్ష్మీనారాయణరెడ్డి, రామిరెడ్డి, కామిరెడ్డి రామకొండారెడ్డి, ఖగేందర్‌రెడ్డి, కురుకుంట్ల చిన్నప్పరెడ్డి, దుగ్గిరెడ్డి బాలనారాయణరెడ్డి, అనీల్‌కుమార్, నర్సింహారావు, సురేశ్, నరేశ్, శ్రీకాంత్, ప్రశాంత్, సందీప్, పేరం రామిరెడ్డి, సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి విప్ రేగా సత్కారం

సారపాక, అక్టోబర్ 8 : నవోదయ ఇంటర్ ప్రవేశ ఫలితాల్లో సారపాక 'బ్రిలియంట్' విద్యార్థిని బి.సంయుక్త ఎంపీసీ విభాగంలో సీటు సాధించింది. కాపు సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ శంకుస్థాపనకు వచ్చిన విప్ రేగా కాంతారావు సంయుక్తను శాలువాతో సత్కరించి మెమోంటోను అందించి అభినందించారు.

### తాగునీటి బోరు ప్రారంభం

అశ్వాపురం, అక్టోబర్ 8 : వారం క్రితం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు రామచంద్రాపురం పంచాయతీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వెళుతుండగా శివలింగాపురం గ్రామస్తులు తమ తాగునీటి కష్టాల గురించి గోడు వెల్లబోసుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన గ్రామానికి వచ్చి దగ్గరుండి బోరు వేయించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు సూదిరెడ్డి సులక్షణ, గోపిరెడ్డి, కంచుగట్ల వీరభద్రం, గాదె జయ, కాకా అశోక్, టేకుల సురేశ్ రెడ్డి, కోడి అమరేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ పాలనలో సర్వమతాలకు ప్రాధాన్యం

అశ్వాపురం, అక్టోబర్ 8 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో సర్వమతాలకు సమప్రాధాన్యం లభిస్తున్నదని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆమెర్ధ, అశ్వాపురం గ్రామాల్లో సీఎస్ఐ చర్చిలో ఆదివారం జరిగిన స్త్రీలమైత్రి పండుగలో ముఖ్యఅతిథిగా హాజరై చర్చి కాంపౌండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చర్చి బాధ్యులు అశోక్‌కుమార్, కందుల కృష్ణార్జున్, గద్దల రామకృష్ణ, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, మేకల భాస్కర్, మోదుగు వంశీ, ఆనంద్, అన్నపూర్ణ, స్త్రీలమైత్రి కమిటీ సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు.



అశ్వాపురం : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## నేడు భద్రాచలానికి మంత్రి పువ్వాడ రాక

భద్రాచలం, అక్టోబర్ 8 : నేడు భద్రాచలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. సోమవారం ఉద యం 8.30 గంటలకు ఖమ్మం నుంచి బయలుదేరి 10 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ



నివాళి అర్పిస్తున్న డాక్టర్ వెంకట్రావు

చర్ల, సెప్టెంబరు 8 : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు పోలిన ఆంజనేయులు, మొగళ్ళపల్లి, చెన్నం కృష్ణ సాయినగర్ కాలనీ కుటుంబసభ్యులను బీఆర్‌ఎస్ నాయకుడు భద్రాచలం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం పరామర్శించారు. పోలిన ఆంజనేయులు, చెన్నం క్రిష్ణలకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు సోయం రాజారావు, లంకరాజు, దొడ్డి తాతారావు, కొటేరు శ్రీనివాసరావు పలువురు నాయకులు కార్యకర్తలున్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

భద్రాచలం, అక్టోబర్ 8 : క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే నిర్వాహకులపై చర్యలు చేపడతామని ఏఎస్పీ పరితోశ్ పంకజ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఐసీసీ ప్రపంచ కప్ -2023 పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణంలో ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఉంచి విస్తృత తనిఖీలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఎక్కడైనా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.

## రామయ్యకు స్వర్ణ పుష్పార్చన



పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 8 : భద్రాచలం సీతా రామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలను జరిపారు.అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం జరిపారు.

### ఘనంగా పట్టాభిషేకం

పుష్యమి నక్షత్రం సందర్భంగా రామయ్యకు నిత్య కల్యాణం పూర్తయిన వెంటనే పట్టాభిషేకం చేశారు. అనంతరం రాజదండం, రాజ ఖడ్గం, రాజ ముద్రిక, భక్త రామదాసు తయారు చేయించిన దివ్యాభరణాలతో అలంకరించారు.

## ప్రజలు బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

గుండాల, అక్టోబర్ 8: బ్యాంక్‌ల ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతున్నదని, బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి అన్నారు. సంకల్ప సప్తాహ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, పొదుపు పెట్టుబడులు, డిజిటల్ లావాదేవీలు సైబర్ నేరాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సలీం, శశికుమార్, నాగరాజు, బ్యాంకుల, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 8 : ప్రతి కార్యకర్త, నాయకుడు బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మణుగూరులోని బాపనకుంటలో కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్‌ఎస్ నాయకులు వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, నూకారపు రమేశ్ ఆధ్వర్యంలో వార్డుసభ్యురాలు వీరమ్మ నేతృత్వంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్కరూ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను గడపగడపకూ తీసుకువెళ్లి బీఆర్‌ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

### మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మణుగూరు టౌన్, అక్టోబర్ 8 : ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మణుగూరుకు చెందిన మైనార్టీ మహిళలకుఆదివారం ఆయన కుట్టుమిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. కుట్టుమిషన్లు పొందిన మహిళలు మిషన్ కుట్టి సొంతంగా ఉపాధి పొందాలని, తద్వారా కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు పోశం నర్సింహారావు, కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసఫ్ పాల్గొన్నారు.

**ఆటోనగర్ నిర్మాణానికి రేగా శంకుస్థాపన :** మణుగూరు రాజుపేట వెళ్లే రహదారి వద్ద లారీ యూనియన్ కార్యాలయం వద్ద ఆటో యూనియన్, డ్రైవర్ల అవసరాల నిమిత్తం రూ.50లక్షలతో ఆటోనగర్ నిర్మాణానికి ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షుడు కనకరాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు

చర్ల, సెప్టెంబరు 8 : అదివాసీ గ్రామాలు వద్దిపేట, పూసుగుప్పలో ఆదివారం ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చర్ల (కొయ్యూరు) ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యారోగ్య సిబ్బంది సహకారం అందజేశారు. వైద్యులు ఎస్ఎల్ కాంతారావు, ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, సందీప్, శ్రీధర్, సూర్యనారాయణ ఆదివాసీలకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి డాక్టర్లు ఆదివాసీలకు వివరించారు. శిబిరంలో రాజారెడ్డి, కామేశ్వరరావు, మారుతీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరంలో పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

## ఎక్సైజ్ పోలీసుల వాహన తనిఖీలు

సారపాక, అక్టోబర్ 8 : సారపాక, సారపాక గాంధీనగర్, మోతేపట్టీనగర్, ఇరవెండి గ్రామాల్లో ఆదివారం రూట్‌వాచ్, వాహనతనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏపీలోని గుండువారిగూడెం నుంచి మాలోత్ సునీత, బుయ్యేటి లక్ష్మణ్ ఆటోలో సారపాక తరలిస్తున్న 30 లీటర్ల నాటుసారా, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్(ఎన్‌ఫోర్స్‌మెంట్) గణేశ్, ఏఈఎస్ తిరుపతి, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సర్వేశ్వర్, ఎస్సై అనిల్, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకటేశ్, హరీశ్, విజయ్, హనుమంతరావు పాల్గొన్నారు.



నాటుసారా నిందితులు, ఆటో స్వాధీనం చేసుకున్న పోలీసులు


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★SUNEDGE MARKETING కంపెనీ యొక్క ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డైరెక్ట్ సెల్లింగ్ పద్ధతి లో మార్కెటింగ్ చేయుటకు స్టోర్ ఒనర్స్, ఏరియా డిస్ట్రిబ్యూటర్స్, టీం లీడర్స్ కావలెను. సెల్ :6281277956
NTK-00000

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**PLOT FOR SALE**



★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.